సంపుటి :02 సంచిక :116 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

గురువారం 26, జూన్ 2025

## ఏసీబీ ఆకస్మిక తనిఖీలు



డాక్యుమెంటు రైటర్ల వద్ద నగదు స్వాధీనం

02

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం సాయంత్రం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యాలయంలో నలుగురు డాక్యుమెంట్ రైటర్ల నుంచి రూ.96,870 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యాలయానికి పని కోసం వచ్చే ప్రజల నుంచి సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ సిబ్బంది డాక్యుమెంట్ రైటర్ల ద్వారా రుసుము కంటే అదనంగా డబ్బు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఏసీబీ డీఎస్పీ సాంబయ్య మీడియాకు చెప్పారు. చలానా అమౌంట్ కంటే ఈ ఆఫీసులో డాక్యుమెంట్ రైటర్ల ద్వారా ఎక్కువ డబ్బు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులతో ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. అవినీతి అధికారులపై ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని డీఎస్పీ చెప్పారు. తనిఖీలు ఇంకా కొనసాగుతున్నట్లు ఆయన వెల్లడించారు.

- అక్షరదర్బార్, భీమదేవరపల్లి

## ఉద్యోగులకు, పెన్షనర్లకు గుడ్ న్యూస్

03

తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు శుభవార్త. రూ. 180.30 కోట్ల మెడికల్ బిల్లుల బకాయిలను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో 26,519 మంది ఉద్యోగులకు, పెన్షనర్లకు ఊరట లభించినట్లు గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

- అక్షరదర్బార్, హైదరాబాద్






## మెరుగైన వైద్య సేవలను అందించాలి

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ పోచమ్మకుంటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఓపి విభాగం, వ్యాక్సిన్ రూమ్, ఆపరేషన్ థియేటర్, ఫార్మసీ, ల్యాబ్ ని కలెక్టర్ పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

04



### కాంగ్రెస్ సర్కార్‌కు

# బీసీ రిజర్వేషన్ల సవాల్

మూడు నెలల్లో 'లోకల్' ఎలక్షన్ నిర్వహించాలని హైకోర్టు తీర్పు

30 రోజుల్లో పూర్తి చేయాల్సి ఉన్న వార్డుల విభజన

02

మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, 30 రోజుల్లో వార్డుల విభజన ప్రక్రియ పూర్తి చేయాలని హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వంతో పాటు ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికలు పెద్ద సవాల్‌గా పరిణమించాయి. అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డి పార్టీ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని పార్టీ పెద్దలు ప్రకటించారు. పార్టీ ఆ హామీకే 'కామారెడ్డి డిక్లరేషన్' అని నామకరణం చేసింది. గత అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్రప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై రెండు రకాల బిల్లులు చేసి అసెంబ్లీలో అమోదం సాధించింది. ఆ బిల్లులను గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదానికి పంపించగా, ఆయన కూడా ఆమోదించి.. వాటిని కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపించారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఆ రెండు బిల్లులు ఉన్నాయి. వాటికి ఆమోదం వస్తే తప్ప స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలు కుదరదు. మరోవైపు హైకోర్టు మాత్రం మూడు నెలల్లో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

- ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు కావాల్సిందే అంటున్న బీసీ సంఘాలు
- రిజర్వేషన్లు తేలే వరకు ఎలక్షన్ ను నిలిపివేయాలని డిమాండ్లు
- ఎటూ తేల్చుకోలేని రాష్ట్రప్రభుత్వం.. సందిగ్ధంలో ఎలక్షన్ కమిషన్
- పార్టీ పరంగా రిజర్వేషన్లు అమలు చేస్తాం: పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



- జనావాసాల్లో యథేచ్ఛగా నిర్వహణ
- చెరువులను చెరబడుతున్న నిర్వాహకులు
- కాలుష్యపు కోరల్లో పల్లెవాసులు
- పర్మిషన్లు లేకుండానే బరితెగిస్తున్న వైనం
- మామూళ్ల మత్తులో అధికార యంత్రాంగం

03


## ఇటుక బట్టీల ఇష్టారాజ్యం..!

కాటారం సబ్ డివిజన్ పరిధి మండలాల్లో ఇటుక బట్టీల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. చట్టం తమ చుట్టమనేలా ఎలాంటి అనుమతులు లేకుండానే జనావాసాల్లో ఇటుక బట్టీలు ఏర్పాటు చేస్తూ విర్రవీగుతున్నారు. గ్రామ నడిబొడ్డునే ఎంచక్క ఇటుక బట్టీలు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అడిగేవారే లేకపోవడంతో వాడు ఆడిందే ఆటగా పాడిందే పాటగా చలామణి అవుతున్నది. ముఖ్యంగా మహాదేవపూర్ మండలకేంద్రానికి ఆనుకొని ఉండే ఓ సమీప గ్రామంలో ఓ ఇటుక బట్టి వ్యాపారి ఆగడాలకు అంతులేకుండా పోతున్నట్లుగా ప్రచారం జరుతున్నది.సదరు ఇటుక బట్టీ నిర్వాహకుడు గుడి,బడి అనే తేడా లేకుండా వాటి మధ్యలో ఎంచక్క ఇటుక బట్టీ వ్యాపారం నిర్వహిస్తున్న తీరు చర్చనీయాంశమవుతున్నది.

- అక్షర దర్బార్, కాటారం

## జాబ్ ఎలా చేస్తావో చూస్తా

04



- మహిళ మున్సిపల్ కమిషనర్ ను బెదిరించిన మాజీ కౌన్సిలర్
- అనుమతి లేకుండా కమిషనర్ చాంబర్ లోకి దౌర్జన్యంగా ప్రవేశం
- అసభ్యకరంగా మాట్లాడి విధులకు ఆటంకం కలిగించాడన్న కమిషనర్
- గతంలోనూ వివాదం.. మారని ఆయన తీరు
- కమిషనర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు

## మత్తుకు బానిసలుగా మారొద్దు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

05

# డ్రగ్స్ రహిత సమాజానికి కృషి చేయాలి

## మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

అక్షర దర్బార్, మహబూబాబాద్ : డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కోర్ట్, ముత్యాలమ్మ గుడి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సమాజానికి మహమ్మారిలా మారిన మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా పాఠశాలల నుండే అవగాహన కార్యక్రమాలు ప్రారంభించాలని వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలు చెబుతున్నాయని అన్నారు. ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్రణలో పోలీసు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు, పాఠశాల స్థాయి నుంచే డ్రగ్స్ పై అవగాహన పొందాలని తద్వారా డ్రగ్ రహిత సమాజాన్ని చూడగలుగుతామన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ధనమ్మ, అడిషనల్ ఎస్పీ తిరుపతి రావు, ఎక్సైజ్



అధికారి కిరణ్, మహబూబాబాద్ తహసిల్దార్ రాజేశ్వర్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మెన్ నాగావాణి, సఖీ సిబ్బంది, ఆశా వర్కర్లు, మహిళలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.








# కాంగ్రెస్ సర్కార్ కు బీసీ రిజర్వేషన్ల సవాల్

- మూడు నెలల్లో 'లోకల్' ఎలక్షన్ నిర్వహించాలని హైకోర్టు తీర్పు
- 30 రోజుల్లో పూర్తి చేయాల్సి ఉన్న వార్డుల విభజన
- ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు కావాల్సిందే అంటున్న బీసీ సంఘాలు
- రిజర్వేషన్లు తేలే వరకు ఎలక్షన్ ను నిలిపివేయాలని డిమాండ్లు
- ఎటూ తేల్చుకోలేని రాష్ట్రప్రభుత్వం.. సందిగ్ధంలో ఎలక్షన్ కమిషన్
- పార్టీ పరంగా రిజర్వేషన్లు అమలు చేస్తాం: పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి :
మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, 30 రోజుల్లో వార్డుల విభజన ప్రక్రియ పూర్తి చేయాలని హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వంతోపాటు ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికలు పెద్ద సవాల్‌గా పరిణమించాయి. అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డి పార్టీ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని పార్టీ పెద్దలు ప్రకటించారు. పార్టీ ఆ హామీకే 'కామారెడ్డి డిక్లరేషన్' అని నామకరణం చేసింది. గత అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్రప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై రెండు రకాల బిల్లులు చేసి అసెంబ్లీలో అమోదం సాధించింది. ఆ బిల్లులను గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదానికి పంపించగా, ఆయన కూడా ఆమోదించి.. వాటిని కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపించారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఆ రెండు బిల్లులు ఉన్నాయి. వాటికి ఆమోదం వస్తే తప్ప స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలు కుదరదు. మరోవైపు హైకోర్టు మాత్రం మూడు నెలల్లో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది.

### - ప్రభుత్వం, ఈసీ పరిధిలోనే నిర్ణయాలు..

సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రిజర్వేషన్లు ఖరారు చేయాల్సి ఉందని, పంచాయతీల్లో వార్డులు విభజించాల్సి ఉందని ప్రభుత్వం కోర్టుకు విన్నవించింది. ప్రభుత్వం ఫిబ్రవరిలో ఎలక్షన్ నిర్వహిస్తామని హామీ ఇచ్చింది. కానీ, కులగణన కారణంగా ఎన్నికలు నిర్వహించలేకపోయామని తెలిపింది. ఎన్నిల నిర్వహణ, వార్డుల విభజనకు నెల రోజులు గడువు కావాలని విజ్ఞప్తి చేసింది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను ఖరారు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, రిజర్వేషన్లు ఖరారు కాగానే ఎన్నికల సంఘం ఎలక్షన్ ప్రక్రియ ప్రారంభిస్తుందని ఎన్నికల కమిషన్ కోర్టుకు తెలిపింది.

### - పార్టీల్లోనూ గందరగోళం..

ప్రస్తుతం రెండు బిల్లులు కేంద్రం పరిధిలో పెండింగ్‌లో ఉన్నాయి. కానీ, సీఎం రేవంత్‌రెడ్డి లోకల్ ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని హామీ ఇచ్చి ఉన్నారు. హైకోర్టు ఇచ్చిన 90 రోజుల గడువులోపు కేంద్రం ఆ రెండు బిల్లుల సంగతి తేల్చకపోతే పరిస్థితి ఏంటనే ప్రశ్నలు ఇప్పుడు తలెత్తుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 'మేం బిల్లులు చేసి కేంద్రానికి పంపించాం. ఇక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే వాటిపై నిర్ణయం తీసుకోవాలి' అని.. బీజేపీ కోర్టులో బాల్ వేస్తుందా? అనేది వేచి చూడాల్సిందే. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ ఏమాత్రం పట్టించుకున్నట్లు కనిపించడం లేదు. మరోవైపు బీఆర్ఎస్ స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతున్నది. రిజర్వేషన్ల అమలుపై తాజాగా పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ స్పందిస్తూ.. 'హైకోర్టు తీర్పునకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తుంది. ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుంది. ఈ అంశంపై పార్టీలో చర్చిస్తాం' అని మీడియాకు తెలిపారు. మరోవైపు బీసీ రిజర్వేషన్ల అమలు ఎన్నికల్లో సాధ్యం కాకపోతే.. కనీసం పార్టీ పరంగానైనా అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతుందని తెలిసింది. ఇక్కడ మరోప్రశ్న మొదలైంది. లోకల్ ఎన్నికల్లో పార్టీ గుర్తు ఉండదు. బీఫారాలు ఇచ్చే పద్ధతి ఉండదు. మరి రిజర్వేషన్ల అమలు ఎలా సాధ్యమన్న ప్రశ్నలు కూడా ఇప్పుడు ఉదయిస్తున్నాయి.

### - ఏడాదిన్నరగా పడకేసిన పాలన..

**గతేడాది జనవరి 31తో రాష్ట్రంలో సర్పంచ్ ల పదవీ కాలం ముగిసింది. ఏడాదిన్నర నుంచి పల్లెల్లో సర్పంచ్ ల స్థానంలో ప్రత్యేక అధికారులు నియమితులయ్యారు. వారి అసలు విధుల కారుణంగా వారికి గ్రామాల్లో పాలన గురించి పట్టించుకునే సమయం లేకపోయింది. దీంతో గ్రామాల్లో పాలన పడకేసింది. మరోవైపు ప్రత్యేక అధికారుల నియామకం రాజ్యాంగ విరుద్ధమని, రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టాలకు విరుద్ధమని పలువురు మాజీ సర్పంచ్ లు హైకోర్టును ఆశ్రయించారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా నిధులు సమకూరుస్తామని హామీ ఇవ్వడంతో పలువురు సర్పంచ్ లు సొంత నిధులు వెచ్చించారు. ఆ విధంగా అభివృద్ధి పనులు చేపట్టారు. కానీ, ఆ తర్వాత బిల్లులు రాలేదు. దీంతో రాష్ట్రంలో వెంటనే ఎన్నికలైనా నిర్వహించాలని, లేదా తమకే పాలన బాధ్యతలు అప్పగించాలని సర్పంచ్ లు హైకోర్టును ఆశ్రయించారు.**



# ఏసీబీ ఆకస్మిక తనిఖీలు

### - డాక్యుమెంటు రైటర్ల వద్ద నగదు స్వాధీనం



అక్షరదర్బార్, భీమదేవరపల్లి: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం సాయంత్రం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యాలయంలో నలుగురు డాక్యుమెంట్ రైటర్ల నుంచి రూ.96,870 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యాలయానికి పని కోసం వచ్చే ప్రజల నుంచి సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ సిబ్బంది డాక్యుమెంట్ రైటర్ల ద్వారా రుసుము కంటే అదనంగా డబ్బు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిం దని ఏసీబీ డీఎస్పీ సాంబయ్య మీడియాకు చెప్పారు. చలా నా అమౌంట్ కంటే ఈ ఆఫీసులో డాక్యుమెంట్ రైటర్ల ద్వా రా ఎక్కువ డబ్బు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులతో ఆక స్మిక తనిఖీలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. అవినీతి అధి కారులపై ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని డీఎస్పీ చెప్పా రు. తనిఖీలు ఇంకా కొనసాగుతున్నట్లు వెల్లడించారు.



# మున్సిపల్ కమిషనర్ గా రాధాకృష్ణ బాధ్యతలు

అక్షరదర్బార్, జనగామ: స్టేషన్ ఘణపురం మున్సిపల్ కమిషనర్ గా రాధాకృష్ణ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ , జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ లను మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకేను అందజేశారు. స్టేషన్ ఘణపురం మున్సిపాలిటీ కొత్తగా ఆవిర్భవించిన విషయం తెలిసిందే.

# వందశాతం పన్నులు వసూలు చేయాలి

**డివిజనల్ పంచాయతీ అధికారి కే.రాజీవ్ కుమార్**



అక్షర దర్బార్, దుగ్గొండి : గ్రామాల్లో ఇంటి పనులు, నల్ల పన్నులు వందశాతం వసూల్ చేసి గ్రామాభివృద్ధిలో ప్రజలను భాగస్వాములని చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి కే.రాజీవ్ కుమార్ అధికారులకు సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో గ్రామాల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారి కే.రాజీవ్ కుమార్ హాజరై మాట్లాడారు. ట్రేడ్ లైసెన్సులు, సెల్ టవర్లు ఇంటి పన్నులు, నల్ల పన్నులను 100% వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నిత్యం గ్రామాల్లో పర్యవేక్షిస్తూ పారిశుధ్య పనులపై శ్రద్ధ వహించలన్నారు. గ్రామపంచాయతీ రికార్డులను అప్డేట్ చేయాలనీ ఆదేశించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీధర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు

# మేడిగడ్డ బరాజ్ కు 5,400 క్యూసెక్కుల వరద

- **85గేట్లు ఎత్తి దిగువకు వదిలిన అధికారులు**

అక్షర దర్బార్, కాటారం: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ (లక్ష్మీ) బరాజ్ కు గురువారం 5,400 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చినట్లు ఇరిగేషన్ అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో బరాజ్ లోని మొత్తం 85 గేట్లను ఎత్తి అంతేమొత్తం వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా 16.17 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం గల బరాజ్ లో ప్రస్తుత వరద ప్రవాహం సముద్ర మట్టానికి 89.10 మీటర్ల ఎత్తులో ఉందని అధికారులు వెల్లడించారు. రాబోయే రోజుల్లో వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.



# ఇటుక బట్టీల ఇష్టారాజ్యం!



- **జనావాసాల్లో యథేచ్ఛగా నిర్వహణ**
- **చెరువులను చెరబడుతున్న ఘనులు**
- **కాలుష్యపు కోరల్లో పల్లెవాసులు**
- **పర్మిషన్లు లేకుండానే బరితెగింపు**
- **మామూళ్ల మత్తులో అధికార యంత్రాంగం**

అక్షరదర్బార్, కాటారం: కాటారం సబ్ డివిజన్ పరిధి మండలాల్లో ఇటుక బట్టీల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. చట్టం తమ చుట్టమనేలా ఎలాంటి అనుమతులు లేకుండానే జనావాసాల్లో ఇటుక బట్టీలు ఏర్పాటు చేస్తూ విర్రవీగుతున్నారు. గ్రామ నడిబొడ్డునే ఎంచక్క ఇటుక బట్టీలు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అడిగేవారే లేకపోవడంతో వాడు ఆడిందే ఆటగా పాడిందే పాటగా చలామణి అవుతున్నది. ముఖ్యంగా మహాదేవపూర్ మండలకేంద్రానికి ఆనుకొని ఉండే ఓ సమీప గ్రామంలో ఓ ఇటుక బట్టి వ్యాపారి ఆగడాలకు అంతులేకుండా పోతున్నట్లుగా ప్రచారం జరుతున్నది.సదరు ఇటుక బట్టీ నిర్వాహకుడు గుడి,బడి అనే తేడా లేకుండా వాటి మధ్యలో ఎంచక్క ఇటుక బట్టీ వ్యాపారం నిర్వహిస్తున్న తీరు చర్చనీయాంశమవుతున్నది. కాగా ఇదేంటని ఎవరైనా ప్రశ్నిస్తే వెంటనే తన పలుకుబడిని వెంటేసుకుని నయాన చెల్లించడం లేకపోతే భయపెట్టించడం ఆయన గారికే చెల్లుతున్నట్లుగా జోరుగా చర్చ జరుగుతుంది.ఇంతలా సదరు వ్యాపారి తన ఇటుక బట్టి సామ్రాజ్యాన్ని ఇంతింతై వటుడింతై అన్న చందంగా విస్తరింప చేసి వ్యవస్థను ఏలుతున్న తీరు ఔరా అనిపిస్తున్నది.కాగా ఇటుక బట్టి నిర్వహణ వ్యవహారాన్ని పట్టించుకోవాల్సిన సంబంధిత శాఖల అధికారులు సదరు వ్యాపారి ధన తీరానికి మోకరిల్లుతా వంతపడుతున్నట్లుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

## - చెరువులను చెరబడుతున్న ఘనుడు

ఇటుక తయారీ కోసం మట్టి అవసరం అవుతుండగా అందుకు సదరు వ్యాపారి దర్జాగా ప్రకృతినే కొల్లగొట్టి సొమ్ము చేసుకుంటున్నాడు.తన ఇటుక బట్టీ వ్యాపారం లో మట్టి కోసమని గత వారం రోజుల క్రితం మహదేవపూర్ మండలంలోని కిష్టారావుపేట చెరువులో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపట్టినట్లుగా సమాచారం. ఆ మట్టిని చెరువు పక్కనే డంపు చేసి ఉంచగా తనకు అనుకూలమైన సమయంలో తరలించేందుకు యత్నిస్తున్నట్లుగా తెలుస్తోంది. అదేవిధంగా ఇటుక బట్టి పక్కనే ఓ పెద్ద చెరువు ఉండగా ఆ చెరువుని సైతం చెరబట్టినట్లుగా ఆరోపణలు ఉన్నాయి.అంతే కాకుండా వ్యవసాయ భూములని వ్యవసాయేతర పనులకు వినియోగించాలంటే వాల్టా చట్టం ప్రకారం అనుమతులు తీసుకోవాల్సింది ఉండగా దాని సంబంధిత అధికారులని ధనోపేక్ష ఆశచూపి ఎక్కడ పడితే అక్కడ అడ్డగోలుగా తవ్వకాలు చేపడుతున్నట్లుగా తెలుస్తోంది. ఇలా సదరు వ్యాపారి చెరువులు,అడవులు అనే తేడా లేకుండా మట్టిని తరలిస్తూ అంతా నా ఇష్టం అన్నట్లుగా వ్యవహరిస్తుండడం గమనార్హం.

## కాలుష్యపు కోరల్లో పల్లె జనం

**మహాదేవపూర్ సమీప గ్రామంలో జనావాసాల్లో ఏర్పాటుచేసిన ఇటుక బట్టి వ్యాపారం స్థానిక ప్రజలకు ప్రాణసంకటంగా మారింది.పక్కనే గుడి, బడి కూడా ఉండడంతో భక్తులు, విద్యార్థులు సైతం తీవ్రం ఇబ్బందులు పడుతున్నట్లుగా తెలుస్తుంది. ఇటుక బట్టి నుండీ దట్టమైన పొగ వెలువడుతుండగా పట్టించుకునే నాథుడే లేకపోవడంతో స్థానిక ప్రజలు ఊపిరితిత్తుల సమస్యలతో అనారోగ్యబారిన పడుతున్నట్లుగా సమాచారం.దీనిపై ఎవరైనా ఇదేంటని ఇటుక బట్టి యజమానిని ప్రశ్నిస్తే నిర్లక్ష్యపు సమాధానం ఇస్తున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.కాగా సదరు ఇటుక బట్టీల నిర్వహణకై రెవెన్యూ, కాలుష్య నియంత్రణ,భూగర్భ జల వనరులు,పంచాయతీ, కార్మిక, విద్యుత్ శాఖలకు సంబంధించిన అనుమతులు తీసుకోవాల్సింది ఉండగా అవేం తమకు పట్టవంటూ సదరు వ్యాపారి ఒంటెద్దు పోకడకు పోతున్న తీరు మండల వ్యాప్తంగా హాట్ టాపిక్ అవుతున్నది.**



# రైతును రాజు చేయడమే లక్ష్యం

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

అక్షర దర్బార్, పరకాల : రైతును రాజును చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయం పై రైతు అవగాహన సదస్సులో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులతో కలిసి పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు.




# దొమ్మాటి పరామర్శ..



అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గూడెల్లి సదన్ కుమార్ తల్లి వీరమ్మ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఆకుల కుమార్ సోదరుడు ఆకుల రాజు, మల్లక్కపేట గ్రామంలో పాలకుర్తి సుదర్శన్ తల్లి కనకమ్మ అకాల మరణం చెందగా టీపీసీసీ మాజీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య మృతులకు నివాళులర్పించి, వారి కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొజ్జం రమేష్, పరకాల మాజీ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, పసుల రమేష్, మాజీ ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి డా. మడికొండ శ్రీను,ఆముదలపల్లి మల్లేష్ గౌడ్, పాలకుర్తి శ్రీను, బొచ్చు రవి, గొట్టె రమేష్ నాయకులు బొచ్చు చందర్, ఒంటెరు రామూర్తి, పాలకుర్తి శ్రీను పాల్గొన్నారు.

# సర్వే ప్రకారం పట్టాలివ్వాలి

**- తహసీల్దార్ కార్యాలయం ఎదుట నారాయణపురం గ్రామస్తుల వంటావార్పు**

అక్షర దర్బార్, కేసముద్రం : నారాయణపురం గ్రామాన్ని ఆదుకొని రైతులకు ఎంజాయ్మెంట్ సర్వే ప్రకారం పట్టాలు ఇవ్వాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మాజీ ఎంపీటీసీ ధారావత్ రవి నాయక్ ఆధ్వర్యంలో గురువారం గ్రామస్తులు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధారావత్ రవి నాయక్ మాట్లాడుతూ.. ఏడేళ్లుగా నారాయణపురం గ్రామ రైతులకు పట్టాలు లేక ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరడం లేదని తెలిపారు. అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పినా భూభారతిలో సీసీఎల్ఏ,కలెక్టర్ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో ఎనిమిదేళ్లుగా రైతు బీమా,పంట రుణమాఫీ,పంట రుణాలకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 700 మంది రైతులకు పట్టాలిచ్చి ఆదుకోవాలని కోరారు. అలాగే 600 మంది రైతులకు సంబంధించిన భూములను ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహించి నెలలు గడుస్తున్నా నేటికి పట్టాలు ఇవ్వలేదని, పట్టాలిచ్చి ఆదుకోవాలని వేడుకున్నారు. కార్యక్రమంలో రైతులు వెంకన్న, బాషా, వెంకట్ రెడ్డి, విష్ణు రెడ్డి, యాకుబ్ రెడ్డి,యాకుబ్,దేవా,లకపతి,రవి, రాములు,సరిత నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# గడ్డం కేశవమూర్తికి ఎన్టీఆర్ అవార్డు

**- రాష్ట్రమంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు ప్రధానం..**

అక్షరదర్బార్, హనుమకొండ: సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ రచయిత గడ్డం కేశవమూర్తికి మరో అత్యున్నత పురస్కారం లభించింది. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, సంచలన రాజకీయవేత్త, మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ ఎన్టీ రామారావు స్మారక అవార్డును ఆయన పొందారు. విజయవాడకు చెందిన ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రముఖ సినీ నటుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ తో పాటు గడ్డం కేశవమూర్తికి ఈ అవార్డును ప్రధానం చేసింది. గురువారం ములుగు జిల్లా కేంద్రంలో రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క చేతుల మీదుగా కేశవమూర్తి ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన్ను మంత్రి శాలువాతో సత్కరించి మెమొంటో తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. గత మూడున్నర దశాబ్దాలుగా వివిధ దినపత్రికల్లో జర్నలిస్టుగా పనిచేస్తున్న కేశవమూర్తి ఇప్పటి వరకు అరడజన్ పుస్తకాలను స్వయంగా రచించి ప్రచురించారు. అలాగే 100 మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల సక్సెస్ స్టోరీలను రాసి జనసారథులు పేరిట పుస్తకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ లలో కూడా ప్రధాన భూమిక పోషించారు. మూడేళ్లపాటు వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా విశిష్ట సేవలు అందించారు. తెలంగాణ ప్రభుత్వ విశిష్ట పురస్కారంతోపాటు జాతీయస్థాయిలో అనేక అవార్డులను కేశవమూర్తి పొందారు. వరంగల్ వాయిస్ ఎడిటర్ కేశవమూర్తికి ఈ అవార్డు లభించడం పట్ల వివిధ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, రాజకీయ వేత్తలు, అధికారులతోపాటు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు సంతోషం వ్యక్తం చేశారు.





# జాబ్ ఎలా చేస్తావో చూస్తా

- మహిళ మున్సిపల్ కమిషనర్ ను బెదిరించిన మాజీ కౌన్సిలర్
- అనుమతి లేకుండా కమిషనర్ చాంబర్ లోకి దౌర్జన్యంగా ప్రవేశం
- అసభ్యకరంగా మాట్లాడి విధులకు ఆటంకం కలిగించాడన్న కమిషనర్
- గతంలోనూ వివాదం.. మారని ఆయన తీరు
- కమిషనర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు





అక్షరదర్బార్, పరకాల: పరకాల మున్సిపల్ కార్యాలయంలో తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆర్పీ జయంత్ లాల్ మున్సిపల్ కమిషనర్ సుష్మతో బుధవారం తీవ్ర వాగ్వాదానికి దిగాడు. ఒక దశలో ఇక్కడ ఎలా జాబ్ చేస్తావో చూస్తా అంటూ బెదిరించాడని కమిషనర్ సుష్మ పేర్కొన్నారు. అనుమతి లేకుండా తన ఛాంబర్ లోకి దౌర్జన్యంగా వచ్చిన తాజా మాజీ కౌన్సిలర్ జయంత్ లాల్ అసభ్యకరంగా మాట్లాడాడని, విధులకు ఆటంకం కలిగించాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు తాజా మాజీ కౌన్సిలర్ జయంత్ లాల్ పై కేసు నమోదు చేశారు. కమిషనర్ సుష్మ పోలీసులకు అందజేసిన ఫిర్యాదు ప్రకారం వివరాల్లోకి వెళితే.. ప్రహరీ గోడ నిర్మాణం విషయమై పరకాల పట్టణంలోని సూర రాజయ్య అనే వ్యక్తితో కలిసి తాజా మాజీ కౌన్సిలర్ జయంత్ లాల్ బుధవారం మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నాడు. మొదట బిల్డింగ్ ఇన్ స్పెక్టర్ తో మాట్లాడిన జయంత్ లాల్ తర్వాత మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ లోకి చేరుకున్నాడు. సూర రాజయ్య ప్రహరీ నిర్మాణం వివాదంపై కమిషనర్ తో వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ దురుసుగా వ్యవహరిస్తూ అసభ్యకరంగా మాట్లాడాడు. విధులకు ఆటంకం కలిగించాడు. ఇక్కడ ఎలా జాబ్ చేస్తావో చూస్తా అంటూ బెదిరించాడు. అంతేకాదు అతడు అనుమతి లేకుండా దౌర్జన్యంగా తన ఛాంబర్ లోకి ప్రవేశించాడని కమిషనర్ పేర్కొన్నారు. వాగ్వాదం సమయంలో ఆఫీస్ లో ఉన్న మున్సిపల్ సిబ్బంది మాజీ కౌన్సిలర్ ను ఆమె ఛాంబర్ నుంచి బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటనతో కమిషనర్ సుష్మ కంటతడిపెట్టారు. జరిగిన విషయాన్ని వెంటనే ఆమె స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. పరకాల ఏసీపీని కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇన్ స్పెక్టర్ కు తాజా మాజీ కౌన్సిలర్ జయంత్ లాల్ పై ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు అతడిపై కేసు నమోదు చేశారు.

**- వేధింపులు భరించలేం. పెన్ డౌన్ చేస్తాం**

పరకాల మున్సిపల్ కార్యాలయంలో రాజకీయ నాయకుల వేధింపులు భరించలేమని, నిన్నటికి నిన్న తాజా మాజీ కౌన్సిలర్ ఒక మహిళ కమిషనర్ అని కూడా చూడకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడటంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యామని మున్సిపాలిటీ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. అవసరమైతే మున్సిపాలిటీ సిబ్బందిమి అందరం కలిసి పెన్ డౌన్ చేస్తామని పేర్కొన్నారు.

**- భయభ్రాంతులకు గురి చేస్తున్నారు**

**- మున్సిపల్ కమిషనర్ సుష్మ**




బుధవారం జరిగిన సంఘటనపై పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ మాట్లాడుతూ మాజీ కౌన్సిలర్ జయంత్ లాల్ తన వార్డుకు సంబంధించింది కాకుండా వేరే విషయాలను తీసుకొచ్చి కావాలని తనపై రాద్ధాంతం చేస్తున్నాడని అన్నారు. ఎంత వారించినా వినకుండా ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడాడని ఆవేదన వ్యక్తం చేశారు.

**కేసు నమోదు చేశాం**

**: ఎస్సై క్రాంతికుమార్**




బుధవారం పరకాల మున్సిపల్ కార్యాలయంలో మహిళా అధికారి అయిన కమిషనర్ పై తాజా మాజీ కౌన్సిలర్ ఆర్పీ జయంత్ లాల్ దుర్భాషలాడుతూ విధులకు ఆటంకం కలిగించినందున అతనిపై కేసు నమోదు చేసినట్లు పరకాల ఇన్ స్పెక్టర్ క్రాంతికుమార్ తెలిపారు.

**- మారని మాజీ కౌన్సిలర్ తీరు**

గత ఏప్రిల్ నెలలో ఇదే తాజా మాజీ కౌన్సిలర్ పరకాల మున్సిపల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్ ను బెదిరించి రికార్డు రూమ్ లోకి వెళ్లడం వివాదానికి దారి తీసింది. ఈ వ్యవహారంలో అప్పటి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా అదే మాజీ కౌన్సిలర్ బుధవారం నూతన మున్సిపల్ కమిషనర్ ను బెదిరించడం గమనార్హం.



# మెరుగైన వైద్య సేవలను అందించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- పోచమ్మ కుంటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

అక్షరదర్బార్, హనుమకొండ: ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ పోచమ్మకుంటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఓపి విభాగం, వ్యాక్సిన్ రూమ్, ఆపరేషన్ థియేటర్, ఫార్మసీ, ల్యాబ్ ని కలెక్టర్ పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ప్రతిరోజు ఎంతమంది ఓపి సేవలకు వస్తుంటారని వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ లో పరీక్షలు నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఫార్మసీలో ఉన్న మందులను పరిశీలించి, ఇండెంట్ నమోదును ఏ విధంగా చేస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం వచ్చిన పేషంట్స్ తో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్స్ కు మెరుగైన వైద్య సేవలను అందించాలని, వారు చెప్పే ఆరోగ్య సమస్యలను ఓపిగ్గా విని అందుకు తగిన విధంగా వైద్య సేవలను అందించాలన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లకు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దీప్తి, డెమో అధికారి అశోక్ రెడ్డి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువుల షాపుల్లో తనిఖీలు



అక్షరదర్బార్, టేకుమట్ల: టేకుమట్ల మండల కేంద్రంలోని ఎరువుల షాపులను ( ఫర్టిలైజర్ షాపులను) గురువారం జిల్లా సహాయక వ్యవసాయ శాఖ సంచాలకులు రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు తప్పకుండా బిల్లులు ఇవ్వాలని, ధరల పట్టిక ఏర్పాటు చేయాలని, ఎమ్మార్పీకి మించి అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్టాక్ బుక్స్ రికార్డ్స్, సేల్ బుక్ రికార్డ్స్ తదితర అన్ని రికార్డ్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ రిజిస్టర్ లో రాయాలన్నారు. షాప్ లో ఉన్న ఎరువులకి, రిజిస్టర్ లో రాసిన రికార్డ్స్ కి సరిపోవాలని, లేనిచో చర్యలు తప్పవన్నారు. కాలం చెల్లిన ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిని కళ్యాణి, ఏఈఓలు రాహుల్, అరుణ్, భరత్ పాల్గొన్నారు.

# డీఎస్పీకి సన్మానం

అక్షర దర్బార్, కాటారం : కాటారం సబ్ డివిజన్ నూతన డీఎస్పీగా విధుల్లో చేరిన అమరగాని సూర్య నారాయణను కాంగ్రెస్ మండల నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి సత్కరించారు. అనంతరం శాంతి భద్రతల చర్యల్లో భాగంగా ఇటీవల కాలంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని జన సంచారం ఎక్కువగా ఉండే నేషనల్ హైవేపై స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐలినేని నవీన్ రావు, తెప్పల దేవేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,కుంభం రమేష్ రెడ్డి, డబ్బేట రాజేష్, ఆకుదారి ప్రభాకర్, తెప్పల నరేష్,మొగిలి రాజ్ కుమార్, ఎనగంటి




తిరుపతి, కోడిపెల్లి రాము, జిల్లెల్ల సాగర్, పొనగంటి రవితేజ,జంజర్ల రంజిత్,కోడిపెల్లి సాగర్, రౌతు మల్లన్న, తోటపల్లి సంపత్, సెలవౌజ్ తిరుపతిలు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలతో భవిష్యత్ నాశనం

## మహేశ్వరం జెడ్పీఎస్ఎస్ హెచ్ఎం స్వరూప



అక్షరదర్బార్, నర్సంపేట : యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడితే బంగారు భవిష్యత్‌తో పాటు దేశ భవిష్యత్ నాశనమవుతుందని హెచ్ఎమ్ స్వరూప అన్నారు. గురువారం నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామంలో జడ్పీఎస్ఎస్ పాఠశాల మాదకతవ్యాల నివారణకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ,ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ సరదా కోసం మాదకద్రవ్యాలు తీసుకుంటే నష్టం తప్పదని, ఇలాంటి సరదాలు వద్దని సూచించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# అర్హులకు పథకాలు అందేలా చూడాలి

## - నగర మేయర్ గుండు సుధారాణి

అక్షరదర్బార్, వరంగల్: ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో మెప్మా కు చెందిన కమ్యూనిటీ ఆర్గనైజర్ లతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి సమీక్షించారు. మెప్మా విభాగానికి సంబంధించిన అన్ని పథకాలపైన సమీక్ష నిర్వహణ క్రమంలో మేయర్ మాట్లాడుతూ ఎస్ హెచ్ జీలకు నైపుణ్య శిక్షణ కేంద్రాల ద్వారా శిక్షణ అందించడంతో పాటు కొత్త స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు సీఓలు చొరవ చూపడంతో పాటు వారికి బ్యాంకు లింకేజీ రుణాలు ఇప్పించడం, ఇందిరా మహిళ శక్తి రుణాల గ్రౌండింగ్ చేయించేలా చూడాలని, వికలాంగుల కోసం ప్రత్యేకం గా స్వయం సహాయక గ్రూపులు ఏర్పాటు చేయాలని, వీధి వ్యాపారుల గ్రూప్ లను ఏర్పాటు చేయడంతో పాటు పీఎం విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు రుణాలు ఇప్పించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్, టిఎంసి రమేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు సకినాల రమేష్, ప్రవీణ్, సఫియా, శ్రీల,త గుండు రమ, సుజాత, శ్రీనివాసులు పాల్గొన్నారు.





# గడువు ముగిసిన ఎరువులు, పురుగు మందులు స్వాధీనం

అక్షర దర్బార్, నల్లబెల్లి : మండల కేంద్రంలోని శ్రీ సుధీర్ ఎరువుల షాపు పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి చేసి రూ.14,95,993 విలువ చేసే గడువు ముగిసిన ఎరువులు, పురుగు మందులు గురువారం స్వాధీనం. చేసుకున్నారు. అక్రమంగా నిల్వ చేసిన గడువు ముగిసిన ఎరువులు, పురుగు మందులను స్వాధీనం చేసుకొని షాపు యజమాని దేవా సుధీర్ బాబుపై కేసు నమోదు. చేశారు.

# గాజర్ల రవి కుటుంబానికి జర్నలిస్టుల పరామర్శ

అక్షరదర్బార్, టేకుమట్ల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవుల్లో ఇటీవల జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందిన గాజర్ల రవి అలియాస్ గణేష్, ఉదయ్ కుటుంబ సభ్యులను టేకుమట్ల విలేకరులు పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గణేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రవి సోదరుడు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అశోక్ (ఐతు), అన్న సమ్మయ్య, మరో సోదరుడు సారయ్య (అజాద్) కుమారుడు నవీన్ లను ఎన్ కౌంటర్ జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బొంగోని నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సంతోష్, ఉపాధ్యక్షుడు అంబుల కుమారస్వామి, కొయ్యల రాము, గండు నరేష్, నేరెళ్ల ఓం నారాయణ, బొంగోని తిరుపతి, దొడ్డ వినయ్, కన్నూరి రమేష్, పోశాల నరేష్, దేవేందర్ పటేల్, దేవేందర్, సురేష్ తదితరులు ఉన్నారు.



# మత్తుకు బానిసలుగా మారొద్దు

## - వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్







అక్షరదర్బార్, హనుమకొండ: యువత మత్తు పదార్ధాలకు బానిసలుగా మారొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ యువతకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ డివిజనల్ పోలీసుల ఆధ్వర్యంలో భీమారంలోని ఎస్వీఎస్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా హాజరైన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముందుగా కాలేజీ ఆవరణలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా మొక్కలను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషరేట్ పరిధిలో మాదక ద్రవ్యాలను తరిమికొట్టాల్సిన బాధ్యత మనందరిపై వుందని అన్నారు. మత్తు పదార్ధాలకు యువత దూరంగా వుండాలని, డ్రగ్స్ కారణంగా యువత భవిష్యత్తు అంధకారంగా మారుతుందని పేర్కొన్నారు. యువత డ్రగ్స్ పై పోరాటం చేయాలని, వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైనా మత్తు పదార్ధాలు విక్రయించిన, వినియోగించిన పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ మత్తు పదార్ధాలను అరికట్టేందుకు ప్రజలు యువత విద్యార్థులు కలసికట్టుగా ముందడుగు వేసి వరంగల్ ను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుద్దామని అన్నారు. జీడబ్ల్యూఎంసీ కమిషనర్ మాట్లాడుతూ మత్తు పదార్ధాల బారిన పడకుండా తల్లి దండ్రులు జాగ్రత్తపడాలన్నారు. యువత మత్తు పదార్ధాల జోలికి వెళ్లొద్దన్నారు. అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీలు నర్సింహా రావు, ప్రశాంత్ రెడ్డి, ఇన్ స్పెక్టర్లు రవికుమార్, శివకుమార్, రంజిత్ కుమార్, అంపశయ్య నవీన్, రవికుమార్, అనిత పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఛత్తీస్ గఢ్ లో ఎన్ కౌంటర్

## - ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి



అక్షరదర్బార్, రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో గురువారం తెల్లవారుజామున జవాన్లు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. కాల్పుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతిచెందారు. నారాయణ్‌పూర్ జిల్లా అబూజ్‌మడ్ అటవీప్రాంతంలో మావోయిస్టు పార్టీ మాడ్ డివిజన్‌కు చెందిన నేతలు, సభ్యుల కదలికలు ఉన్నాయని సమాచారం అందుకున్న పోలీస్ ఉన్నతాధికారులు ఆ ప్రాంతంలో డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్స్ (డీఆర్జీ), స్పెషల్ టాస్క్‌ఫోర్స్ (ఎస్టీఎఫ్) దళాలను భారీగా మోహరింపజేశారు. జవాన్లు కూంబింగ్ నిర్వహిస్తుండగా వారికి మావోయిస్టులు తారసపడి.. కాల్పులు ప్రారంభించారు. అప్రమత్తమైన జవాన్లు ఎదురుకాల్పులకు దిగారు. రెండు వర్గాల మధ్య పావుగంట పాటు భీకర పోరు జరిగింది. జవాన్ల ధాటికి తాళలేని మావోయిస్టులు కాల్పులు జరుపుతూ.. దట్టమైన అటవీప్రాంతానికి పరారయ్యారు. అనంతరం జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఘటనా స్థలంలో ఇద్దరు మహిళా మావోయిస్టుల మృతదేహాలను గుర్తించారు. అలాగే అక్కడ ఒక రైఫిల్, 315 రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు గర్మిళ్లపల్లి విద్యార్థులు

అక్షరదర్బార్, టేకుమట్ల: తెలంగాణలోని పాఠశాలల్లో జరుగుతున్న క్రీడాకారుల ఎంపికలో భాగంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శనతో రాణించారు. ఈ పోటీల్లో నాలుగవ తరగతికి చెందిన రితిక, కృతిక, కావ్యశ్రీ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంపల స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి చిదిరాల సుధాకర్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కొట్టే ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంపల స్వామి, ఉపాధ్యాయులు రామచంద్రు, పీఈటీ పృథ్వి, సీఆర్పీ నాగరాజు అభినందించారు.




Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915